**ESP/333** **2017**

# SCREENING TEST

**(English & Telugu versions)**

Series వర్గము **A**

*Time : **150** Minutes*
సమయము : **150** నిమిషములు

*Max. Marks : **150***
మొత్తం మార్కులు : **150**

## INSTRUCTIONS (నిర్దేశములు)

1. Please check the Test Booklet and ensure that it contains all the questions. If you find any defect in the Test Booklet or Answer Sheet, please get it replaced immediately.
ప్రశ్న పత్రములో అన్ని ప్రశ్నలు ముద్రింపబడినవో లేవో చూచుకొనవలెను. ప్రశ్న పత్రములో గాని, సమాధాన పత్రములో గాని ఏదైనా లోపమున్నచో దాని స్థానములో వేరొకదానిని వెంటనే తీసుకోనవలెను.

2. The Test Booklet contains **150** questions. Each question carries **1** mark.
ప్రశ్న పత్రములో **150** ప్రశ్నలున్నవి. ఒక్కొక్క ప్రశ్నకు **1** మార్కు కేటాయించబడినది.

3. The Question Paper is set in English and translated into Telugu language. The English version will be considered as the authentic version for valuation purpose.
ప్రశ్నపత్రము ఇంగ్లీషులో తయారుచేయబడి తెలుగు భాషలోకి తర్జుమా చేయబడినది. సమాధాన పత్రము మదింపు చేయునపుడు ఇంగ్లీషు ప్రశ్నపత్రము ప్రామాణికముగా తీసుకొనబడును.

4. The Test Booklet is printed in four (4) Series, viz. [A] [B] [C] [D]. The Series, [A] or [B] or [C] or [D] is printed on the right-hand corner of the cover page of the Test Booklet. Mark your Test Booklet Series [A] or [B] or [C] or [D] in Part C on side 1 of the Answer Sheet by darkening the appropriate circle with Blue/Black Ball point pen.
ప్రశ్న పత్రము నాలుగు వర్గములలో (Series) అనగా [A] [B] [C] [D] వర్గములలో ముద్రించబడినది. ఈ వర్గములను [A] గాని [B] గాని [C] గాని [D] గాని ప్రశ్న పత్రము యొక్క కవరు పేజీ కుడివైపు మూలలో ముద్రించబడినది. మీకిచ్చిన ప్రశ్న పత్రము యొక్క వర్గము (Series) [A] గాని [B] గాని [C] గాని [D] గాని సమాధాన పత్రము ఒకటవ వైపు పార్ట్ C నందు అందుకోసము కేటాయించబడిన వృత్తమును బ్లు/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో నల్లగా రుద్ది నింపవలెను.

Example to fill up the Booklet Series

If your Test Booklet Series is **A**, please fill as shown below :

● Ⓑ Ⓒ Ⓓ

***If you have not marked the Test Booklet Series at Part C of side 1 of the Answer Sheet or marked in a way that it leads to discrepancy in determining the exact Test Booklet Series, then, in all such cases, your Answer Sheet will be invalidated without any further notice. No correspondence will be entertained in the matter.***

**మీ ప్రశ్న పత్రము యొక్క వర్గమును (*Series*) సమాధాన పత్రము ఒకటవ వైపున పార్ట్ C లో గుర్తించకపోయినా లేక గుర్తించిన వర్గము ప్రశ్నపత్ర వర్గము ఖచ్చితముగా తెలుసుకొనుటకు వివాదమునకు దారి తీసేదిగా ఉన్నా అటువంటి అన్ని సందర్భములలో, మీకు ఎటువంటి నోటీసు జారీ చేయకుండానే సమాధాన పత్రము పరిశీలింపబడదు (*invalidated*). దీనిని గురించి ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు.**

23042017

5. Each question is followed by 4 answer choices. Of these, you have to select one correct answer and mark it on the Answer Sheet by darkening the appropriate circle for the question. If more than one circle is darkened, the answer will not be valued at all. Use Blue or Black Ball point pen to make heavy black marks to fill the circle completely. Make **no** other stray marks. Use of whitener is prohibited. If used, it will lead to invalidation.
ప్రతి ప్రశ్నకు నాలుగు సమాధానములు ఇవ్వబడినవి. అందులో సరియగు జవాబు ఎన్నుకొని సమాధాన పత్రములో ప్రశ్నకు కేటాయించబడిన వృత్తమును నల్లగా రుద్ది నింపవలెను. ఒక దానికన్నా ఎక్కువ వృత్తములను నింపినచో, ఆ సమాధానము పరిశీలింపబడదు. వృత్తమును పూర్తిగా నల్లగా రుద్ది నింపుటకు బ్లూ/బ్లాక్ బాల్ పోయింట్ పెన్ను వాడవలెను. అనవసరపు గుర్తులు **పెట్టరాదు.** వైట్‌నర్ వాడుట నిషేధించడమైనది. వాడినచో సమాధాన పత్రము పరిశీలింపబడదు.

*e.g.* : If the answer for Question No. **1** is Answer choice (2), it should be marked as follows :
***ఉదా:*** ప్రశ్న యొక్క క్రమసంఖ్య **1** కి జవాబు (2) అయినప్పుడు దానిని ఈ క్రింది విధముగా గుర్తించవలెను :

| **1** | ① | ● | ③ | ④ |
|---|---|---|---|---|

6. Use Blue or Black Ball Point Pen only, failing which your Answer Sheet will be invalidated. Gel pens/pencils are not allowed. It is not required to darken the second copy separately.
సమాధాన పత్రాన్ని నింపటానికి నీలి లేక నల్ల బాల్ పాయింట్ పెన్నును మాత్రమే వాడవలెను లేకుంటే సమాధాన పత్రము పరిశీలింపబడదు. జెల్ పెన్నులు, పెన్సిల్స్ ఉపయోగించకూడదు రెండవ కాపీ పత్రాన్ని వేరుగా నింపే అవసరములేదు.

7. Please get the signature of the Invigilator affixed in the space provided in the Answer Sheet. An Answer Sheet without the signature of the Invigilator is liable for ***invalidation***.
సమాధాన పత్రములో కేటాయించిన స్థలములో పర్యవేక్షకుని (Invigilator) యొక్క సంతకమును పొందవలెను. సదరు పర్యవేక్షకుని సంతకము సమాధాన పత్రములో లేకపోయినచో అది ***పరిశీలింపబడదు.***

8. DO NOT fold, tear, wrinkle, tie, staple, do any rough work or make any stray marks on the OMR Answer Sheet, otherwise your Answer Sheet will be invalidated.
ఈ పత్రము పైన ఏదైనా రఫ్ వర్క్‌గాని, పత్రమును మడవటముగాని, గీతలు గీయటము గాని, చింపటంగాని, పిన్ చేయటం గీయటము గాని చేసినచో మీ సమాధాన పత్రము పరిశీలింపబడదు.

9. Using the Whitener/Blade/Eraser or any kind of tampering to change the answers on OMR Answer Sheet will lead to invalidation.
సమాధాన పత్రములో మీ జవాబు మార్చుటకు వైటనర్, బ్లేడు, రబ్బరు లేక ఏ విధమైన దిద్దుబాటు చర్యలు చేసినా మీ సమాధాన పత్రము పరిశీలింపబడదు.

10. Do **not** mark answer choices on the Test Booklet. Violation of this will be viewed seriously.
సమాధానములను ప్రశ్నపత్రముపై **గుర్తించరాదు.** దీనిని అతిక్రమించినచో తీవ్రంగా పరిగణించబడును.

11. Before leaving the examination hall, the candidate should hand over the original OMR Answer Sheet (top sheet) to the Invigilator and carry the bottom sheet (duplicate) for his/her record.
పరీక్ష హాల్‌ను వదిలి వెళ్లునపుడు, అభ్యర్థి తన సమాధాన పత్రము ఒరిజినల్‌ని (పైనున్న పత్రము) అక్కడ ఉన్న పర్యవేక్షకునికి (Invigilator) ఇచ్చి, నకలీ (duplicate) సమాధాన పత్రమును (క్రింది పత్రము) తనతో తీసుకొని వెళ్లవచ్చును.

12. Programming Calculators, Mathematical/Log Tables, Mobile Phones, Blue Tooth instruments or any other Electronic Devices will not be allowed into the Examination Hall.
ప్రోగ్రామింగ్ కాలిక్యులేటర్స్, గణిత/లాగ్ టేబుల్స్, మొబైల్స్, బ్లూ టూత్ పరికరాలు గాని లేదా ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరములను పరీక్ష హాలులోనికి అనుమతించబడదు.

13. Candidates should stay in the Examination Hall till expiry of Full Time i.e. $2\frac{1}{2}$ Hours. No candidate shall be allowed to leave the Hall in the middle of the examination under any circumstances.
పరీక్షా హాలులో అభ్యర్థులు పరీక్ష పూర్తి అయ్యే వరకు ($2\frac{1}{2}$ గంటలు) ఉండవలెను. పరీక్ష మధ్యలో ఎట్టి పరిస్థితులలోను బయటకు పంపబడరు.

14. If any candidate attempts to use any means to cheat/copy etc., he/she is liable for prosecution and debarment.
ఏ అభ్యర్థి అయినా చీటింగ్/కాపీ మొదలగు కొట్టడానికి ప్రయత్నించినట్లయితే వారు అభియోగము మరియు బహిష్కరణకు గురి అవుతారు.

15. Rough work may be done on the last page of the Question Booklet only. It should not be done anywhere else.
రఫ్ వర్క్‌ను ప్రశ్న పత్రంలో చివరి పేజీలో మాత్రమే చేయాలి. వేరే ఎక్కడా చేయరాదు.

1. Chandranna Bima Scheme is an insurance scheme to cover death and disability in case of
   (1) Unorganized workers
   (2) Small farmers
   (3) State Government employees
   (4) APSRTC passengers

2. As per Andhra Pradesh Budget 2017 – 18, what portion of the Government's expenditure is estimated to be spent on debt servicing, i.e., debt repayments and interest payments during FY 2017 – 18 ?
   (1) 10·5%
   (2) 12·5%
   (3) 14·5%
   (4) 16·5%

3. What is the name of the online forum for redressal of public grievances of the Government of Andhra Pradesh?
   (1) Meekosam
   (2) MeeSeva
   (3) Marpu Nestam
   (4) Marpu Kosam

4. As per the Andhra Pradesh Budget 2017 – 18, what is the position of Andhra Pradesh in India in the production of fruits ?
   (1) First
   (2) Second
   (3) Third
   (4) Fourth

5. What is the expected date of implementation of GST as informed by the Finance Minister of India ?
   (1) 1st April, 2017
   (2) 1st May, 2017
   (3) 1st June, 2017
   (4) 1st July, 2017

1. చంద్రన్న బీమా పథకం ఎవరికి జీవన మరియు వైకల్య బీమా రక్షణ కల్పిస్తుంది ?
   (1) అవ్యవస్థీకృత కార్మికులు
   (2) చిన్నకారు రైతులు
   (3) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు
   (4) APSRTC ప్రయాణికులు

2. ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్ 2017 – 18 ప్రకారం, ఆర్థిక సంవత్సరము 2017 – 18లో పెట్టే ప్రభుత్వ ఖర్చులో ఎంత భాగము ఋణ సేవ (ఋణాలు మరియు వడ్డీ చెల్లింపుల) కోసం కేటాయించడం జరిగింది ?
   (1) 10·5%
   (2) 12·5%
   (3) 14·5%
   (4) 16·5%

3. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ఆన్ లైన్ ఫోరం పేరు ఏమిటి ?
   (1) మీకోసం
   (2) మీసేవ
   (3) మార్పు నేస్తం
   (4) మార్పుకోసం

4. ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్ 2017 – 18 ప్రకారం భారత్ లో పండ్ల ఉత్పత్తిలో ఆంధ్ర ప్రదేశ్ ఏ స్థానం లో ఉంది ?
   (1) మొదటి
   (2) రెండవ
   (3) మూడవ
   (4) నాలుగవ

5. భారత ఆర్థిక మంత్రి సెలవిచ్చిన ప్రకారం GST అమలుకు లక్ష్యిత తేదీ ఏది ?
   (1) 1 ఏప్రిల్, 2017
   (2) 1 మే, 2017
   (3) 1 జూన్, 2017
   (4) 1 జులై, 2017

6. After the enactment of the Andhra Pradesh Reorganization Act, what amount of Central Assistance is provided by the Central Government to the State of Andhra Pradesh till mid March, 2017 (rounded off to nearest crore of rupees) ?

(1) ₹ 25,461 crore

(2) ₹ 10,461 crore

(3) ₹ 5,461 crore

(4) ₹ 15,461 crore

7. Which of the following is ***not*** a function of NITI Aayog ?

(1) Providing directional and policy inputs to the Centre

(2) Fostering cooperative federalism

(3) Finalization of financial resource allocation to the States

(4) Acting as a knowledge hub

8. 'Panta Sanjeevani' programme of the Government of Andhra Pradesh is on the

(1) Construction of farm ponds

(2) Distribution of rain guns

(3) Promotion of bio-fertilizers

(4) Promotion of organic farming

6. ఆంధ్ర ప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం అమలు తరువాత మార్చ్ 2017 మధ్య భాగము వరకు కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ కు అందించిన 'కేంద్ర సహాయ' మొత్తం ఎంత (దగ్గరి కోటి రూపాయలకు రౌండ్ ఆఫ్ చేయుటము జరిగింది) ?

(1) ₹ 25,461 కోట్లు

(2) ₹ 10,461 కోట్లు

(3) ₹ 5,461 కోట్లు

(4) ₹ 15,461 కోట్లు

7. క్రింది వానిలో ఏది నీతి ఆయోగ్ పని కాదు ?

(1) కేంద్రానికి విధాన పరమైన సూచనలు, దిశానిర్దేశక సలహాలు ఇవ్వడము

(2) సహకార సమాఖ్య భావనలను పెంపొందించడం

(3) రాష్ట్రాలకు ఆర్థిక వనరుల కేటాయింపును నిర్ణయించడం

(4) జ్ఞాన కేంద్రం గా వ్యవహరించడం

8. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు "పంట సంజీవని" కార్యక్రమం దేనికి సంబంధించినది ?

(1) వ్యవసాయ కుంటల నిర్మాణం

(2) రైన్ గన్ (జల్లు కురుపించే యంత్రము)ల పంపిణీ

(3) జైవిక ఎరువుల ప్రోత్సాహం

(4) సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం

**9.** Find the next in the series :

CB, HGF, MLKJ, ?

(1) QPONM

(2) SRQPO

(3) RQPON

(4) PONML

**10.** Find the odd one out amongst the following.

(1) Square

(2) Rhombus

(3) Circle

(4) Parabola

***Passage for questions no. 11 to 15 :***

Three boys and three girls with names Srikar, Ravi, Ramu, Manju, Shobha and Keerthi are sitting in a row from north to south. All are facing east. No person, starting the name with the alphabet 'S' sits at either of the ends. Manju is sitting left of a person whose name starts with 'R'. Ravi is not sitting at the extreme end. A boy whose name starts with 'R' is sitting between two girls. One girl is sitting at one extreme end of the row. Keerthi is sitting to the right of Shobha who is to the right of a boy whose name starts with 'R'. Second in the row from the north side is a boy whose name does not start with the letter 'R'. Between Srikar and Ravi, there is a girl. Between Ravi and Keerthi, there is a girl. Answer the questions :

**9.** క్రింది వరుసలో తరువాతి దానిని గుర్తించండి ?

CB, HGF, MLKJ, ?

(1) QPONM

(2) SRQPO

(3) RQPON

(4) PONML

**10.** క్రింది వాటిలో మిగతా వాటితో పోలిస్తే భిన్నమైనది ఏది ?

(1) చతురస్రము

(2) సమాంతర చతుర్భుజము

(3) వృత్తము

(4) పరావలయము

*ప్రకరణము ప్రశ్న సం.* ***11*** *నుండి* ***15 :***

ముగ్గురు బాలురు మరియు ముగ్గురు బాలికలు (శ్రీకర్, రవి, రాము, మంజు, శోభ మరియు కీర్తి) ఒక వరుసలో, ఉత్తరము నుండి దక్షిణము వైపు, అందరూ తూర్పు ముఖముగా కూర్చున్నారు. వరుస చిట్ట చివరలలో 'S' అక్షరముతో మొదలయ్యే పేరు (ఆంగ్లములో పేరు వ్రాసినప్పుడు) కల వారు కూర్చోనలేదు. మంజు 'R' అక్షరముతో మొదలయ్యే పేరు (ఆంగ్లములో వ్రాసినప్పుడు) కల వ్యక్తికి ఎడమవైపు కూర్చొన్నది. రవి వరుసలో చిట్ట చివరగా కూర్చొనలేదు. ఇద్దరు బాలికల మధ్యన 'R' అనే అక్షరముతో మొదలయ్యే (ఆంగ్లములో వ్రాసినప్పుడు) పేరు గల బాలుడు కూర్చొన్నాడు. వరుసలో ఒక చిట్ట చివరన ఒక బాలిక కూర్చొన్నది. కీర్తి, శోభకు కుడి ప్రక్కన కూర్చొన్నది. శోభ 'R' అనే అక్షరముతో మొదలయ్యే పేరు (ఆంగ్లములో వ్రాసినప్పుడు) కల బాలునికి కుడి వైపున కూర్చొన్నది. ఉత్తరపు వైపునుండి రెండవ స్థానములో కూర్చొన్న బాలుని పేరు 'R' తో మొదలు కాదు (ఆంగ్లములో వ్రాసినప్పుడు). శ్రీకర్ మరియు రవిల మధ్య ఒక బాలిక ఉన్నది. రవి మరియు కీర్తిల మధ్య ఒక బాలిక ఉన్నది ?

11. Who is sitting at the extreme south end of the row ?
    (1) Ramu
    (2) Shobha
    (3) Keerthi
    (4) Manju

12. Who is sitting at the extreme north end of the row ?
    (1) Ravi
    (2) Ramu
    (3) Manju
    (4) Shobha

13. Who is sitting in third place in the row ?
    (1) Manju
    (2) Ravi
    (3) Srikar
    (4) Keerthi

14. Who is sitting in second place in the row ?
    (1) Manju
    (2) Sobha
    (3) Ravi
    (4) Srikar

15. Who is sitting between Ravi and Keerthi ?
    (1) Ramu
    (2) Shobha
    (3) Manju
    (4) Srikar

11. వరుసలో దక్షిణం వైపు చిట్ట చివర కూర్చున్నది ఎవరు ?
    (1) రాము
    (2) శోభ
    (3) కీర్తి
    (4) మంజు

12. వరుసలో ఉత్తరం వైపు చిట్ట చివర కూర్చున్నది ఎవరు ?
    (1) రవి
    (2) రాము
    (3) మంజు
    (4) శోభ

13. వరుసలో మూడవ స్థానంలో కూర్చున్నది ఎవరు ?
    (1) మంజు
    (2) రవి
    (3) శ్రీకర్
    (4) కీర్తి

14. వరుసలో రెండవ స్థానంలో కూర్చున్నది ఎవరు ?
    (1) మంజు
    (2) శోభ
    (3) రవి
    (4) శ్రీకర్

15. రవి, కీర్తి కి మధ్యన ఎవరు కూర్చున్నారు ?
    (1) రాము
    (2) శోభ
    (3) మంజు
    (4) శ్రీకర్

16. In the string of given letters a pattern is repeated, but at one place, the pattern is broken. Identify the missing letter(s) from the answer options. The string is

"AABBCAABBCABBCAABBCAABBC".

(1) A

(2) B

(3) C

(4) AA

17. 'Bird' is to 'Flock' as 'Subject' is to

(1) Object

(2) Story

(3) Populace

(4) Matter

18. Find the next number in the sequence

75, 50, 90, 65, 105, ?


(1) 120

(2) 80


(3) 85


(4) 135

19. Which is the odd one out ?

(1) 

(2) 

(3) 

(4) 

16. ఇచ్చిన అక్షరాల మాలలో, అక్షరాల క్రమంలో, ఒక చోట క్రమం తప్పింది. అక్షర క్రమాన్ని సరి చేయుటకు కావలసిన దానిని ఇచ్చిన సమాధానాలలో గుర్తించండి. అక్షర మాల

"AABBCAABBCABBCAABBCAABBC".

(1) A

(2) B

(3) C

(4) AA

17. 'Bird', 'Flock' కి ఎలాగో 'Subject' క్రిందిదానికి అలాగ ?

(1) Object

(2) Story

(3) Populace

(4) Matter

18. 75, 50, 90, 65, 105, ? ఈ వరుసలో తరువాత వచ్చే సంఖ్య ఏది ?


(1) 120


(2) 80


(3) 85


(4) 135

19. క్రింది వాటిలో మిగతా వాటితో సరి పోలనిది ఏది ?

(1) 

(2) 

(3) 

(4) 

20. Akhil, Amala and Naga have two pets each. One of them does not have a puppy. Amala is the only person to have a cat. Naga has a puppy. Akhil and Amala have rabbits. Rabbit and tortoise do not belong to a single person. Tortoise is the pet of one person. Who has the tortoise as a pet ?

(1) Naga

(2) Akhil

(3) Amala

(4) None of the above

21. The 61st Amendment to the Constitution reduced the voting age from 21 to 18 years in case of elections to

(1) Local bodies

(2) Lok Sabha

(3) Legislative Assemblies of States

(4) Lok Sabha and Legislative Assemblies of States

22. From the following, identify the item on which only the Supreme Court has the original jurisdiction ?

(1) Protection of Fundamental Rights

(2) Inter State Disputes

(3) Civil and Criminal Appeals

(4) Public Interest Litigation

23. What is a Court of Record ?

(1) A court where judicial records are kept for security reasons

(2) A lower court

(3) A court whose decision becomes a precedent

(4) A court to deal with litigation on records

20. అఖిల్, అమల, నాగ లలో ప్రతి ఒక్కరికీ రెండు పెంపుడు జంతువులు ఉన్నాయి. వారిలో ఒకరికి మాత్రం కుక్క పిల్ల లేదు. పిల్లి అమల దగ్గర మాత్రమే ఉంది. నాగ దగ్గర కుక్క పిల్ల ఉంది. అఖిల్, అమలల దగ్గర కుందేళ్ళు ఉన్నాయి. కుందేలు, తాబేలు రెండూ కలిసి ఎవరి వద్దా లేవు. తాబేలు ఒకరి పెంపుడు జంతువు. తాబేలు ఎవరి పెంపుడు జంతువు?

(1) నాగ

(2) అఖిల్

(3) అమల

(4) ఎవరు కాదు

21. ఏ ఎన్నికల విషయంలో 61 వ రాజ్యాంగ సవరణ ఓటరు వయోపరిమితిని 21 నుండి 18 కి తగ్గించింది ?

(1) స్థానిక సంస్థలు

(2) లోక్ సభ

(3) రాష్ట్రాల విధానసభలు

(4) లోక్ సభ మరియు రాష్ట్రాల శాసనసభలు

22. క్రింది వానిలో ఏ అంశం పూర్తిగా సుప్రీం కోర్టు పరిధిలోనిదో గుర్తించండి

(1) ప్రాథమిక హక్కుల పరిరక్షణ

(2) రాష్ట్రాల మధ్య వివాదాలు

(3) సివిల్, క్రిమినల్ అప్పీళ్ళు

(4) ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు

23. కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటే ఏమిటి ?

(1) భద్రతా కారణాల దృష్ట్యా న్యాయ పరమైన రికార్డ్ లు దాచిఉంచే కోర్ట్

(2) ఒక క్రింది కోర్ట్

(3) ఏ కోర్ట్ నిర్ణయం అనుసరణీయ దృష్టాంతముగా ఉంటుందో ఆ కోర్ట్

(4) రికార్డ్ లకు సంబంధించిన వివాదాలను చూసే కోర్ట్

24. Out of the given answers, in which situation does the Writ of Mandamus ***not*** lie to compel the Government ?

(1) Appoint a Commission to study climate changes

(2) Fill vacant seats in a Government Medical College

(3) Maintain cleanliness in railway stations

(4) Construct cyclone shelters in a cyclone prone area

25. Our Constitution grants National Language status to

(1) English

(2) Hindi

(3) 22 languages

(4) None of the languages

26. If an Indian citizen settles in another country, can he obtain citizenship of that country while retaining the Indian citizenship ?

(1) No

(2) Yes

(3) Depends on the country

(4) Government can grant permission

27. Under the Right to Education conferred by the Constitution under "The Right of Children to Free and Compulsory Education Act, 2009", an unaided school has to admit what percentage of students from the weaker sections and disadvantaged groups in the neighbourhood in class I or pre-school, as applicable ?

(1) 15%

(2) 20%

(3) 25%

(4) 30%

24. క్రింద ఇచ్చిన సమాధానాలలో, ఏ సందర్భంలో మాండమస్ రిట్ ప్రభుత్వాన్ని ఆదేశించుటకు వర్తించదు ?

(1) వాతావరణ మార్పుల అధ్యయనం కోసం కమీషన్ ఏర్పాటు

(2) ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్ల భర్తీ

(3) రైల్వే స్టేషన్లలో శుభ్రత

(4) వరద ముప్పు ప్రాంతాలలో సంరక్షణ గృహాలను నిర్మించడం

25. మన రాజ్యాంగం ఈ భాషకు జాతీయ భాష హోదా ఇచ్చింది

(1) ఇంగ్లీష్

(2) హిందీ

(3) 22 భాషలు

(4) ఏ భాషకు ఇవ్వలేదు

26. ఒక భారతీయ పౌరుడు వేరే దేశంలో స్థిరపడితే అతను భారతీయ పౌరసత్వం ఉంచుకుంటూ ఇతర దేశపు పౌరసత్వం కూడా పొందే అవకాశం ఉందా ?

(1) లేదు

(2) ఉంది

(3) ఆ దేశాన్ని బట్టి

(4) ప్రభుత్వం అనుమతి ఇవ్వవచ్చు

27. రాజ్యాంగము నిర్దేశించిన విధముగా, "బాలలకు ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టము, 2009" ప్రకారము, ఒక ప్రభుత్వ సాయం పొందని పాఠశాల, ఒకటవ తరగతిలో కానీ ప్రీ–స్కూల్ ఉంటే ఆ తరగతిలో కానీ, ఉన్న సీట్ల సంఖ్యలో ఎంత శాతం వరకు, ఇరుగు పొరుగున నివశిస్తున్న బలహీన మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రవేశం కల్పించాలి ?

(1) 15%

(2) 20%

(3) 25%

(4) 30%

28. What is "Composite floor test" in case of voting in a State Assembly ?

(1) Voting in the Assembly as directed by the Speaker to when there is more than one person staking claim to form Government and majority is not clear.

(2) Voting in the Assembly as directed by the Governor when there is more than one person staking claim to form Government and majority is not clear.

(3) Voting in the Assembly to approve different bills at one time.

(4) Voting in the Assembly wherein Legislators from Government and Opposition sit in a mingled fashion and vote in pairs.

29. Under Article 352 of the Constitution, the President can declare national emergency

(1) *Suo Motu*

(2) On advice of the Chief Justice of the Supreme Court

(3) On written advice from the Cabinet

(4) On advice of the Home Minister of India

30. If the posts of President and Vice-President fall vacant at the same time, who will act as the President of India ?

(1) The Prime Minister

(2) The Speaker of Lok Sabha

(3) The Chief Election Commissioner

(4) The Chief Justice of India

31. In which of the Houses, can a money bill be introduced ?

(1) Only in Lok Sabha

(2) Only in Rajya Sabha

(3) In either of the Houses

(4) Only in a joint sitting of the Houses

28. రాష్ట్ర శాసన సభలో ఓటింగ్ సమయంలో మిశ్రమ బల నిరూపణ పరీక్ష (కాంపొజిట్ ఫ్లోర్ టెస్ట్) అంటే ఏమిటి ?

(1) మెజారిటీ స్పష్టంగా లేనప్పుడు, ఒకరి కంటే ఎక్కువమంది ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు వచ్చినప్పుడు స్పీకర్ శాసన సభలో ఆదేశించే ఓటింగ్.

(2) మెజారిటీ స్పష్టంగా లేనప్పుడు, ఒకరి కంటే ఎక్కువమంది ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు వచ్చినప్పుడు గవర్నర్ శాసన సభలో ఆదేశించే ఓటింగ్.

(3) ఏక కాలంలో వివిధ బిల్లుల ఆమోదం కోసం పెట్టే ఓటింగ్.

(4) అసెంబ్లీ లో ప్రభుత్వ , ప్రతిపక్ష సభ్యులు కలిసి మెలసి కూర్చొని, జతలుగా ఓటింగ్ లో పాల్గొనడం.

29. రాజ్యాంగం లోని అధికరణం 352 ప్రకారం రాష్ట్రపతి ఎప్పుడు జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చును ?

(1) సుమోటో (తనకు తానుగా)

(2) సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి సలహా ప్రకారం

(3) క్యాబినెట్ లిఖితపూర్వక సలహా ప్రకారం

(4) హోం మంత్రి సలహా ప్రకారం

30. ఒకే సమయములో భారత్ లో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పదవులు ఖాళీ అయినప్పుడు ఎవరు రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు ?

(1) ప్రధాన మంత్రి

(2) లోక్ సభ స్పీకర్

(3) ఎన్నికల ప్రధాన అధికారి

(4) భారత ప్రధాన న్యాయమూర్తి

31. ఏ సభలో ద్రవ్య బిల్లును ప్రవేశపెట్టవచ్చును ?

(1) కేవలం లోక్ సభలో

(2) కేవలం రాజ్య సభ లో

(3) ఏదైనా సభలో

(4) కేవలం రెండు సభల సంయుక్త సమావేశంలో

32. Generally, on what day would a private member's bill be discussed in the Lok Sabha ?

(1) Monday

(2) Wednesday

(3) Friday

(4) Saturday

33. Which section of the Andhra Pradesh Reorganization Act, 2014 was amended by the Andhra Pradesh Reorganization Amendment Ordinance, 2014 which is popularly known as Polavaram Ordinance Bill ?

(1) Section 1

(2) Section 2

(3) Section 3

(4) Section 4

34. As per Section 26 of the Andhra Pradesh Reorganization Act, 2014, the Assembly constituencies in Andhra Pradesh can be increased through delimitation from the present number of 175 to

(1) 200

(2) 225

(3) 250

(4) 275

35. As per the Andhra Pradesh Reorganization Act, 2014, which caste is deleted from the list pertaining to Andhra Pradesh in the Constitution (Scheduled Castes) Order, 1950 ?

(1) Beda (Budga) Jangam

(2) Bavuri

(3) Bariki

(4) Bindla

32. సాధారణంగా ఏ రోజున ప్రైవేట్ సభ్యుని బిల్ లోక్ సభలో చర్చించబడుతుంది ?

(1) సోమవారం

(2) బుధవారం

(3) శుక్రవారం

(4) శనివారం

33. ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని ఏ పరిచ్ఛేదాన్ని పోలవరం ఆర్డినెన్స్ బిల్లు గా పేరుపడిన ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ ఆర్డినెన్స్, 2014 సవరించింది ?

(1) 1వ పరిచ్ఛేదం

(2) 2వ పరిచ్ఛేదం

(3) 3వ పరిచ్ఛేదం

(4) 4వ పరిచ్ఛేదం

34. ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని 26వ పరిచ్ఛేదం ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ లోని అసెంబ్లీ నియోజక వర్గాలను పున్వర్విభజన ద్వారా ప్రస్తుతం ఉన్న 175 నుండి ఎంతకు పెంచవచ్చును ?

(1) 200

(2) 225

(3) 250

(4) 275

35. ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన ఏ కులాన్ని రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాల) ఆర్డర్, 1950 నుంచి తొలగించారు ?

(1) బేడ (బుడగ) జంగం

(2) బావురి

(3) బారికి

(4) బిండ్ల

**36.** As per the Andhra Pradesh Reorganization Act, 2014, the salaries and allowances of Judges of the Common High Court are

(1) Apportioned between the States in 50 : 50 ratio

(2) Apportioned between the States in population ratio

(3) The amounts are paid by the Central Government

(4) Apportioned between the States on the basis of cases filed in the Court

**37.** The High Court for the State of Andhra Pradesh has to be constituted under which Article of the Constitution ?

(1) Article 211

(2) Article 212

(3) Article 213

(4) Article 214

**38.** APSFC is listed in which Schedule of the Andhra Pradesh Reorganization Act, 2014 ?

(1) 7th Schedule

(2) 8th Schedule

(3) 9th Schedule

(4) 10th Schedule

**39.** As per Section 46 of the Andhra Pradesh Reorganization Act, 2014, the apportionment between both the States of the award of the 13th Finance Commission has to be done

(1) In the population ratio and other parameters

(2) As per the budgetary outlay

(3) As determined by Sheela Bhide Committee

(4) As determined by the 14th Finance Commission

**36.** ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం ఉమ్మడి హైకోర్ట్ న్యాయమూర్తుల జీతాలు, భత్యాల ఖర్చు

(1) రెండు రాష్ట్రాల మధ్య 50 : 50 నిష్పత్తిలో పంచుతారు

(2) రెండు రాష్ట్రాల జనాభా నిష్పత్తి ప్రకారం పంచుతారు

(3) ఈ మొత్తాలను కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది

(4) కోర్ట్ లో ఆయా రాష్ట్రాల నుండి దాఖలైన కేసుల సంఖ్యను బట్టి రాష్ట్రాల మధ్య పంచుతారు

**37.** రాజ్యాంగంలోని ఏ అధికరణం ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ హై కోర్ట్ ఏర్పాటు జరుగుతుంది ?

(1) అధికరణం 211

(2) అధికరణం 212

(3) అధికరణం 213

(4) అధికరణం 214

**38.** ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని ఏ షెడ్యూల్ లో APSFC ఉన్నది ?

(1) 7వ షెడ్యూల్

(2) 8వ షెడ్యూల్

(3) 9వ షెడ్యూల్

(4) 10వ షెడ్యూల్

**39.** ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని 46వ పరిచ్ఛేదము ప్రకారము, 13వ ఆర్థిక సంఘము కేటాయించిన మొత్తమును ఏ విధముగా, రెండు రాష్ట్రాల మధ్య విభజించాలి ?

(1) జనాభా నిష్పత్తి మరియు ఇతర ప్రమాణాల ప్రకారం

(2) బడ్జెట్ కేటాయింపుల ప్రకారం

(3) షీలా భిడే కమిటీ నిర్ణయించిన ప్రకారం

(4) 14వ ఆర్థిక సంఘం నిర్ణయించిన ప్రకారం

40. Who are the members of the 3-member Committee recently constituted by the Government of Andhra Pradesh on the issue of division of assets between Andhra Pradesh and Telangana ?

(1) Shri Y. Rama Krishnudu, Shri K. Atchannaidu and Shri Ganta Srinivasa Rao

(2) Shri Y. Rama Krishnudu, Shri K. Atchannaidu and Shri K. Srinivasulu

(3) Shri K.E. Krishna Murthy, Shri Ganta Srinivasa Rao and Shri K. Srinivasulu

(4) Shri K.E. Krishna Murthy, Shri P. Narayana and Shri P. Keshav

41. Under Section 51(1) of the Andhra Pradesh Reorganization Act, 2014, the right to collect the deferred taxes from industrial units vests

(1) On 50 : 50 basis to both the States

(2) On population ratio between both the States

(3) With the State in which the unit is located

(4) For both the States on the basis of turnover of the industrial unit from different regions of the common State

42. At the time bifurcation, the Debt/GSDP ratios of Andhra Pradesh and Telangana States, as evident from the White Paper published by the Government of Andhra Pradesh in August, 2014 were

(1) 9·4 and 8·1

(2) 11·4 and 18·1

(3) 29·4 and 28·1

(4) 19·4 and 18·1

43. Which is the "Appointed Day" mentioned in the Andhra Pradesh Reorganization Act, 2014 ?

(1) $2^{nd}$ June, 2014

(2) $4^{th}$ March, 2014

(3) $2^{nd}$ July, 2014

(4) $1^{st}$ March, 2014

40. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ల మధ్య ఆస్తుల పంపకం విషయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన త్రిసభ్య కమిటీలో సభ్యులు ఎవరు ?

(1) శ్రీ వై. రామకృష్ణుడు, శ్రీ కె. అచ్చం నాయుడు , శ్రీ గంటా శ్రీనివాస రావు

(2) శ్రీ వై. రామకృష్ణుడు, శ్రీ కె. అచ్చం నాయుడు , శ్రీ కె. శ్రీనివాసులు

(3) శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి, శ్రీ గంటా శ్రీనివాస రావు, శ్రీ. కె. శ్రీనివాసులు

(4) శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి, శ్రీ. పి. నారాయణ, శ్రీ. పి. కేశవ్

41. ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని పరిచ్ఛేదం 51(1) క్రింద పరిశ్రమలనుండి వాయిదా పన్నులను వసూలు చేసే హక్కు ఎవరికి ఉంటుంది ?

(1) రెండు రాష్ట్రాలకు 50 : 50 నిష్పత్తిలో

(2) జనాభా నిష్పత్తి ప్రకారం రెండు రాష్ట్రాలకు

(3) ఆ పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఉంటే ఆ రాష్ట్రానికి

(4) ఉమ్మడి రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలలో ఆ పరిశ్రమకు వచ్చిన టర్న్ ఓవర్ ఆధారంగా రెండు రాష్ట్రాలకు ఉంటుంది

42. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆగస్ట్, 2014 లో ప్రచురించిన శ్వేత పత్రం ప్రకారం రాష్ట్ర విభజన సమయానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఋణ/స్థూల రాష్ట్ర ఉత్పత్తి (GSDP) నిష్పత్తులు ఇలా ఉన్నాయి ?

(1) 9·4 మరియు 8·1

(2) 11·4 మరియు 18·1

(3) 29·4 మరియు 28·1

(4) 19·4 మరియు 18·1

43. ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లో పేర్కొన్న "నియమిత దినము" ఏది ?

(1) 2 జూన్, 2014

(2) 4 మార్చ్, 2014

(3) 2 జులై, 2014

(4) 1 మార్చ్, 2014

44. Which of the following committees was appointed by the Central Government to study the Community Development Programmes ?

(1) Santhanam Committee

(2) Ashok Mehta Committee

(3) Balwant Rai Mehta Committee

(4) G.V.K. Rao Committee

45. Which of the following reports is commissioned by the Central Government to assess the policy and legislative framework and outcomes of the States in respect of Panchayati Raj ?

(1) Annual Devolution Index Report

(2) Panchayati Raj Dashboard

(3) National Extension Services Report

(4) Panchayati Raj Progress Report

46. Panchayati Raj Institutions were established for the first time in India on

(1) 26th January, 1959

(2) 15th August, 1959

(3) 2nd October, 1959

(4) 14th April, 1959

47. The Ashok Mehta Committee recommended

(1) Three-tier system

(2) Two-tier system

(3) Institution of District Collector

(4) Institution of DRDA

48. Out of the persons mentioned below, who pioneered the Community Development Programmes in independent India ?

(1) K.L. Rao

(2) K.M. Munshi

(3) S.K. Dey

(4) Vinoba Bhave

44. "సాముదాయిక అభివృద్ధి కార్యక్రమాలపై" అధ్యయనం కోసం నియమించిన కమిటీ ఏది ?

(1) సంతానం కమిటీ

(2) అశోక్ మెహతా కమిటీ

(3) బల్వంత్ రాయ్ మెహతా కమిటీ

(4) జి.వి.కె. రావు కమిటీ

45. పంచాయతీ రాజ్ విషయములో, రాష్ట్రాల విధాన మరియు శాసకీయ వ్యవస్థ మదింపు మరియు ఫలితాల విశ్లేషణలకు కేంద్ర ప్రభుత్వము ఈ క్రింది నివేదికను వినియోగిస్తుంది ?

(1) వార్షిక సంక్రమణ సూచిక యొక్క నివేదిక

(2) పంచాయతీ రాజ్ డాష్ బోర్డు

(3) జాతీయ విస్తరణ సేవల నివేదిక

(4) పంచాయతీ రాజ్ ప్రగతి నివేదిక

46. భారత్ లో మొట్టమొదటసారి పంచాయత్ రాజ్ సంస్థలను ఎప్పుడు ప్రారంభించారు ?

(1) 26 జనవరి, 1959

(2) 15 ఆగస్ట్, 1959

(3) 2 అక్టోబర్, 1959

(4) 14 ఏప్రిల్, 1959

47. అశోక్ మెహతా కమిటీ దీనిని సిఫార్సు చేసింది

(1) మూడు అంచెల వ్యవస్థ

(2) రెండు అంచెల వ్యవస్థ

(3) జిల్లా కలెక్టర్ సంస్థ

(4) జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ

48. స్వతంత్ర భారతంలో సాముదాయిక అభివృద్ధి కార్యక్రమాలకు మార్గదర్శకత్వము వహించింది ఎవరు ?

(1) కే.ఎల్. రావు

(2) కె.ఎం. మున్షీ

(3) ఎస్.కె. డే

(4) వినోభా భావే

49. Which of the following is ***not*** one of the provisions incorporated by the $73^{rd}$ Amendment to the Constitution ?

(1) Three-tier system of panchayats

(2) Establishment of Caste Panchayats

(3) Reservation in seats for the SCs and STs

(4) Setting up of State Election Commissions

50. What was Mahatma Gandhi's view on the Village Panchayats ?

(1) Provincial Government should fully control Panchayats.

(2) Panchayats should be controlled centrally.

(3) Panchayats should be kept free from elections.

(4) Panchayats should be village republics.

51. How many subjects are mentioned in the Eleventh Schedule of the Constitution ?

(1) 27

(2) 28

(3) 29

(4) 25

52. What is the name of the annual award given by the Central Government to States to incentivize the implementation of e-Panchayat initiatives ?

(1) e-Gram

(2) e-Puraskar

(3) e-Palan

(4) e-Shiromani

49. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పొందుపరచిన అధికరణములలో ఈ క్రింది విషయము లేదు ?

(1) మూడంచెల పంచాయత్ వ్యవస్థ

(2) కుల పంచాయత్ ల స్థాపన

(3) షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ జాతుల వారికి స్థానాలలో రిజర్వేషన్

(4) రాష్ట్ర ఎన్నికల సంఘాల స్థాపన

50. గ్రామ పంచాయతీలపై మహాత్మా గాంధీ గారి ఆలోచనలు ఎలా ఉన్నాయి ?

(1) ప్రాంతీయ ప్రభుత్వాలు పంచాయతీలను పూర్తిగా నియంత్రించాలి

(2) పంచాయతీలపై కేంద్రీయ నియంత్రణ ఉండాలి

(3) పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించరాదు

(4) పంచాయతీలు గణతంత్ర గ్రామ వ్యవస్థగా ఉండాలి

51. రాజ్యాంగములోని 11వ షెడ్యూల్ లో ఎన్ని విషయాలు చెప్పబడి ఉన్నాయి ?

(1) 27

(2) 28

(3) 29

(4) 25

52. ఇ-పంచాయత్ కార్యక్రమ అమలును ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వము రాష్ట్రాలకు ఇచ్చే వార్షిక పురస్కారము యొక్క పేరు ఏమిటి ?

(1) ఇ-గ్రామ్

(2) ఇ-పురస్కార్

(3) ఇ-పాలన్

(4) ఇ-శిరోమణి

53. What is the annual allocation under local bodies grants for Panchayati Raj Institutions by the Central Government to the State of Andhra Pradesh for the year 2016 – 17 ?

(1) ₹ 1463·45 crore
(2) ₹ 642·77 crore
(3) ₹ 934·34 crore
(4) ₹ 1744·40 crore

54. As per the Andhra Pradesh Panchayat Raj Act, 1994, a meeting of the Gram Sabha should be organised at least

(1) 4 times in a year
(2) 2 times in a year
(3) 6 times in a year
(4) Once in a month

55. What was the name of the rural development scheme implemented by the Provincial Government headed by Shri T. Prakasam in 1946 ?

(1) Village Development Scheme
(2) Taluka Development Scheme
(3) Firka Development Scheme
(4) Zilla Development Scheme

56. Under the Madras Village Panchayats Act, 1950, panchayats were categorized into how many classes ?

(1) Only one class
(2) 2 classes
(3) 3 classes
(4) 4 classes

53. 2016 – 17 సంవత్సరానికి స్థానిక సంస్థలకు ఇచ్చే గ్రాంట్ల క్రింద పంచాయతీ రాజ్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వము నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వచ్చిన వార్షిక కేటాయింపు ఎంత ?

(1) ₹ 1463·45 కోట్లు
(2) ₹ 642·77 కోట్లు
(3) ₹ 934·34 కోట్లు
(4) ₹ 1744·40 కోట్లు

54. ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము, 1994 ప్రకారము, గ్రామ సభ కనీసము ఎన్ని సార్లు సమావేశము కావాలి ?

(1) సంవత్సరములో 4 సార్లు
(2) సంవత్సరములో 2 సార్లు
(3) సంవత్సరములో 6 సార్లు
(4) నెలకు ఒక సారి

55. శ్రీ టి. ప్రకాశం గారి నేతృత్వములోని ప్రాదేశిక ప్రభుత్వము 1946 లో ప్రవేశపెట్టిన గ్రామీణాభివృద్ధి పథకము పేరు ఏమిటి ?

(1) గ్రామ అభివృద్ధి పథకము
(2) తాలూకా అభివృద్ధి పథకము
(3) ఫిర్కా అభివృద్ధి పథకము
(4) జిల్లా అభివృద్ధి పథకము

56. మద్రాస్ గ్రామ పంచాయత్ ల చట్టము, 1950 ప్రకారము, పంచాయతీలను ఎన్ని తరగతులుగా వర్గీకరించారు ?

(1) ఒకే తరగతి
(2) రెండు తరగతులు
(3) మూడు తరగతులు
(4) నాలుగు తరగతులు

57. Which was the mode of election for members of the Panchayat Samithi, under the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act of 1959 ?

(1) All Village Panchayat Presidents under the Samithi were ex-officio members

(2) Direct election by voters

(3) Elected by ward members of Village Panchayats under the Samithi

(4) One member was nominated by each Village Panchayat under the Samithi

58. In which year, were the Panchayat Samithis abolished and Mandal Praja Parishads established in Andhra Pradesh ?

(1) 1974

(2) 1980

(3) 1985

(4) 1986

59. How many mandals were formed in Andhra Pradesh (United State before Reorganization in 2014) after abolition of the Panchayat Samithis ?

(1) 1014

(2) 1104

(3) 1401

(4) 1140

60. Which of the following is a recommendation of M.T. Raju Committee ?

(1) Direct election to Panchayat Samithis

(2) Direct election of Village Sarpanch

(3) Setting up of District Development Boards

(4) Setting up of Block Development Boards

57. ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ సమితుల మరియు జిల్లా పరిషత్ ల చట్టము, 1959 ప్రకారము, పంచాయతీ సమితి సభ్యులను ఏ పద్ధతిలో ఎన్నుకొంటారు ?

(1) సమితి లోని అన్ని గ్రామ పంచాయతీ అధ్యక్షులు ఎక్స్-అఫిషియో సభ్యులుగా ఉంటారు

(2) ఓటర్లచే ప్రత్యక్ష ఎన్నిక

(3) సమితిలోని అన్ని పంచాయతీ వార్డ్ ల సభ్యులచే ఎన్నుకోనబడుట

(4) సమితి లోని అన్ని పంచాయతీలు ఒక సభ్యుడిని నామినేట్ చేస్తాయి

58. ఏ సంవత్సరములో ఆంధ్ర ప్రదేశ్ లో పంచాయతీ సమితుల స్థానములో మండల్ ప్రజా పరిషత్ లను స్థాపించారు ?

(1) 1974

(2) 1980

(3) 1985

(4) 1986

59. పునర్వ్యవస్థీకరణకు ముందు 2014 లో ఉన్న ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో పంచాయితీ సమితుల రద్దు తరువాత ఎన్ని మండళ్ళు ఏర్పడ్డాయి ?

(1) 1014

(2) 1104

(3) 1401

(4) 1140

60. క్రింది వాటిలో ఎమ్.టి. రాజు కమిటీ యొక్క సిఫారసు ఏది ?

(1) పంచాయితీలకు ప్రత్యక్ష ఎన్నికలు

(2) గ్రామ సర్పంచ్ ని ప్రత్యక్షముగా ఎన్నుకొనుట

(3) జిల్లా అభివృద్ధి బోర్డుల ఏర్పాటు

(4) బ్లాక్ అభివృద్ధి బోర్డుల ఏర్పాటు

61. Which of the following is a recommendation of C. Narasimham Committee ?

(1) Setting up of District Development Boards

(2) Setting up of Mandal Praja Parishads

(3) Reservation of seats for women in Zilla Parishad

(4) Direct election of the Panchayat Sarpanch

62. The objective of establishment of Mandal Praja Parishad was to

(1) Minimize the gap between the common man and officials for better administration

(2) Revert back to the old system of Blocks for better administration

(3) Have better control over masses

(4) Implement changes in the Panchayat Raj system as directed by the Centre

63. What is the number of children mentioned in Section 19(3) of the Andhra Pradesh Panchayat Raj Act, 1994 with regard to disqualification for election as a member of panchayat ?

(1) 1

(2) 2

(3) 3

(4) No number is mentioned

64. Approximately how many job cards were issued by the Government of Andhra Pradesh under MGNREGA Scheme during 2016 – 17 (choose the nearest figure) ?

(1) 50 lakh

(2) 60 lakh

(3) 75 lakh

(4) 85 lakh

61. క్రింది వాటిలో సి. నరసింహము కమిటీ యొక్క సిఫారసు ఏది ?

(1) జిల్లా అభివృద్ధి బోర్డుల ఏర్పాటు

(2) మండల ప్రజా పరిషత్ ల ఏర్పాటు

(3) మహిళలకు జిల్లా పరిషత్ లలో రిజర్వేషన్

(4) పంచాయతీ సర్పంచ్ పదవికి ప్రత్యక్ష ఎన్నిక

62. మండల్ ప్రజా పరిషత్ ల స్థాపనలో ని ఉద్దేశ్యము ?

(1) మెరుగైన పాలన కోసం సామాన్య మానవునికి మరియు అధికారులకు మధ్య దూరాన్ని తగ్గించడము

(2) మెరుగైన పాలన కోసం పాత బ్లాక్ వ్యవస్థకు తిరిగి మళ్లడము

(3) జన బాహుళ్యము పై మెరుగైన నియంత్రణ

(4) కేంద్రము నిర్దేశించిన విధముగా పంచాయతీ రాజ్ వ్యవస్థలో మార్పుల అమలు

63. ఒక పంచాయతీ సభ్యుని అనర్హత విషయములో, ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టము, 1994 లోని 19(3) పరిచ్ఛేదములో ఎంత మంది సంతానము అని తెల్పినారు ?

(1) ఒక్కరు

(2) ఇద్దరు

(3) ముగ్గురు

(4) ఇంత మంది అని తెలుపలేదు

64. MGNREGA పథకము క్రింద ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము 2016 – 17 సంవత్సరములో షుమారు ఎన్ని జాబ్ కార్డులను జారీ చేసింది (దగ్గరగా ఉన్న సంఖ్యను గుర్తించండి) ?

(1) 50 లక్షలు

(2) 60 లక్షలు

(3) 75 లక్షలు

(4) 85 లక్షలు

65. What is the percentage of expenditure spent on wages for unskilled labour out of total expenditure under MGNREGA Scheme during 2016 – 17 in Andhra Pradesh ? (choose the nearest figure)

(1) 80%
(2) 70%
(3) 60%
(4) 50%

66. Which one of the following is ***not*** one of the objectives of the MGNREGA Act ?

(1) Providing higher education for rural youth
(2) Strengthening Panchayat Raj institutions
(3) Proactively ensuring social inclusion
